నేటి దినపత్రిక
సూర్య
గురువారం 21 డిసెంబర్ 2023 పేజీలు 8
పల్నాడు జిల్లా

# ప్రజలే నా బలం.. బలగం



- పేట చరిత్రలో తొలిసారి కాపు వర్గానికి టికెట్
- స్థానికుడిగా అందరి మద్దతు కూడ కట్టుకుంటున్న రాజేష్ నాయుడు
- వినూత్న రాజకీయానికి తెర తీసిన జగన్
- రాజేష్ నాయుడు గెలిపించి జగన్‌కు కానుకగా ఇస్తామంటున్న కాపులు



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్**

రాజకీయ వ్యూహాలు పతాక స్థాయికి చేరుకుంటున్నాయి. వినూత్న రాజకీయానికి, సామాజిక సమీకరణాలకు పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ చిలకలూరిపేట చరిత్రలోనే వినూత్న ప్రయోగానికి తెర తీశారు. రెండు దశాబ్దాలుగా ఒకే సామాజిక వర్గానికి చెందినవారు ఏలిన చిలకలూరిపేటకు గత ఎన్నికల్లో బీసీ వర్గాలకు సీటు ఇచ్చి విజయం సాధించిన జగన్ 2024లో కూడా సరికొత్త ప్రయోగాన్ని ప్రయోగిస్తున్నారు. చిలకలూరిపేట అసెంబ్లీ చరిత్రలోనే కాపు సామాజిక వర్గానికి సీటు దక్కని నేపథ్యంలో తొలిసారిగా కాపు సామాజిక వర్గానికి మల్లెల రాజేష్ నాయుడుకు వైసిపి ఇన్చార్జి బాధ్యతలు అప్పజెప్పి సరికొత్త ప్రయోగానికి నాంది వాక్యం పలికారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ నా మీద పెట్టిన

మిగతా 3వ పేజీలో

## ప్రతి పేదవాడు ఉన్నత విద్యను అభ్యసించాలి

- విదేశీ విద్యార్థీవెన నిధులు విడుదల
- పల్నాడు జిల్లాలో 20 మంది విద్యార్థులకు లబ్ధి

**నరసరావుపేట మేజర్ న్యూస్**

ప్రతి పేదవాడు ఉన్నత విద్యను అభ్యసించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం విదేశీ విద్యా దీవెన నిధులు విడుదల చేశారు. విజయవాడ సీఎం క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్న అర్హులైన 390 మంది విద్యార్థులకు రూ.41.60 కోట్లను.. సివిల్

మిగతా 3వ పేజీలో




- పానుగంటి చైతన్య
- జగన్ సార్... వన్స్ మోర్!
- నరసరావుపేటలో నినదించిన విద్యార్థి లోకం




## జోగి.. జోగి రాసుకుంటే రాలేది బూడిదే..!!

**నేటి దినపత్రి సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

ప్రతిపక్ష నేత చంద్రబాబుకు ప్రజల ముఖ్యమంత్రి జగన్‌కు నక్కకీ – నాగ లోకానికీ ఉన్నంత తేడా ఉందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య వ్యాఖ్యానించారు. నాడు చంద్రబాబు బెదిరించి, భయపెట్టి, కడుపేదల కడుపు కొడుతూ, రాజ్యాంగ విరుద్ధంగా పాలించారనీ... నేడు జగన్ నిరుపేదల ఆకలి తీరుస్తూ, కన్నీరు తుడుస్తూ, ధర్మబద్ధంగా పాలిస్తున్నారనీ... ఆయన తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలతో పాటు తనను నమ్మినవారిని సైతం వంచించిన చంద్రబాబుకు ఇప్పుడు అధికారం ఇమ్మని అడిగే అర్హతే లేదని ఆయన స్పష్టం చేశారు. అయినా సిగ్గు లేకుండా పవన్ కల్యాణ్ చాటున మొహం దాచుకుని మళ్ళీ ప్రజల ముందుకు వస్తున్నారని విమర్శించారు. అయితే జోగీ జోగీ రాసుకుంటే బూడిదే రాలుతుంది తప్ప అధికారం దక్కదని పానుగంటి తేల్చి చెప్పారు. వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థి సాధికారత జగనన్నతోనే సాధ్యమని నినదిస్తూ నరసరావుపేటలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థి విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షుడు సిరాజ్, రీజనల్ కోఆర్డినేటర్ మనోహర్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఆకాశ్, సంయుక్త కార్యదర్శి మణికంఠారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాల నుంచి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

మిగతా 3వ పేజీలో

## అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలన్న బీసీ సంఘం



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా ఎదురు దీక్ష చేస్తున్న అంగన్వాడి వర్కర్స్ కు పట్టణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మద్దత్తు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని,పనికి సమానమైన వేతనాన్ని అమలు చేయాలని,సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం గ్రాటుటీని అమలుపరచాలని,అంగన్వాడీ కేంద్రాలకు రెంటులను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వెంటనే చర్చలు జరిపి వారి డిమాండ్లను పరిష్కరించాలన్నారు.అంగన్వాడీల పోరాటానికి బీసీ సంక్షేమ సంఘం మద్దతు ఉంటుందని, వారి డిమాండ్ల పరిష్కారం కోసం పోరాడుతామన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు యడవల్లి ఏడుకొండలు,రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీనివాసరావు,కంభంపాటి రాము, నియోజకవర్గ అధ్యక్షులు కొక్కెర కొండలు,దూదేకుల ఖాసీం సైదా,యరగాని వెంకట్ లద్దు, దూదేకుల సలీం, కర్పూరపు కోటేశ్వరరావు,సురేష్,తుమ్మల కొండ, యలగాల శాసగిరి,యలగాల రామారావు,రూపేంద్ర పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ఇంట వివాహ వేడుకల్లో యువనేత డాక్టర్ కోడెల శివరాం



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ నాయకులు, కోడెల కుటుంబానికి ఆప్తులు, మాజీ గ్రామ సర్పంచ్ కొబ్బరి వారి ఇంట వివాహ వేడుకల్లో సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరాం పాల్గొన్నారు. నరసరావుపేట మండలం, పమిడిపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ గ్రామ సర్పంచ్ కొబ్బరి పూర్ణ చంద్రబాబు, నాగ వసుంధరిలా కుమారుడు జయ కృష్ణ, యామిని శ్రీజాల వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్ నూతన దంపతులను మనస్ఫూర్తిగా ఆశీర్వదించి భవిష్యత్తులో అన్యోన్యంగా జీవించాలని దీవించారు. తమ ఇంట జరిగిన వివాహ వేడుకల్లో తమ అభిమాన నాయకుని కుమారుడు యువనేత డాక్టర్ కోడెల శివరాం రాకపట్ల బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కోడెల అభిమానులు పాల్గొన్నారు.

## బీసీ సంఘం ఆధ్వర్యంలో గాడ్గే బాబా వర్ధంతి



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్:పట్టణ బీసీ సంఘం ఆధ్వర్యంలో గాడ్గే బాబా వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ గాడ్ కే బాబా అనేక కళాశాలలు,విశ్వవిద్యాలయాలు నిర్మించి విద్యను ప్రోత్సహించారని,పరిసరాలు,పరిశుభ్రత,ఆరోగ్యంపై దృష్టి పెట్టార న్నారు. ఆయన ఆశయాలను ప్రతీ ఒక్కరూ ముందుకు తీసుకుపోవా లన్నా రు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు యడవల్లి ఏడుకొండలు,రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీనివాసరావు,కంభంపాటి రాము, నియోజకవర్గ అధ్యక్షులు కొక్కెర కొండలు,దూదేకుల ఖాసీం సైదా, యరగాని వెంకట్ లద్దు, దూదేకుల సలీం, కర్పూరపు కోటేశ్వరరావు, సురేష్,తుమ్మల కొండ, యలగాల శాసగిరి,యలగాల రామారావు, రూపేంద్ర పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారం కొరకు పోరాడేది కమ్యూనిస్టుపార్టీయే



కారంపూడి, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్యా నంతరం సుదీర్ఘకాలంగా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసి పరిష్కరించేది కమ్యూనిస్టు పార్టీయేనని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. బుధవారం నాడు పల్నాడు జిల్లా కారంపూడి లో జరిగిన మండల కమిటీ సమా వేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 26 తేదీన పార్టీ 99 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని అన్ని శాఖలలో అరుణ పతాకాలు ఆవిష్కరించి పార్టీ సాధించిన విజయాలు వివరించాలని ఆయన తెలిపారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకపాత్ర నిర్వహించిన సిపిఐ దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని మొట్టమొదటిసారిగా నినదించి పోరాడిన పార్టీ అని ప్రాణ త్యాగాలు చేసి అనేక కుట్ర కేసులు ద్వీపాంతరవాసాలు జైలు జీవితాలు నిర్బంధాలు అనుభవించి పోరాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం సాధించిన ఫలాలు పేదలు కార్మికులు కష్టజీవులు బలహీన వర్గాలకు అందించటంలో ఈనాటి వరకు పరిపాలించిన పాలకులు పూర్తిగా వైఫల్యం చెందారని పేదలు పేదలు గానే మిగిలిపోతున్నారని పెట్టుబడుదారి వర్గాలు లక్షల కోట్ల రూపాయల అర్జించి కార్పొరేట్ కంపెనీల ముసుగులో వెలిగిపోతున్నారని కేంద్ర పాలకులు కూడా లక్షల కోట్ల రూపాయల రాయితీలు కోటీశ్వరులకు కార్పొరేట్ కంపెనీలకు ఇస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ భారమంతా పేద ప్రజలు భరించవలసి వస్తున్నదని ఆయన పాలకుల విధానాలను విమర్శించారు. భారత కమ్యూనిస్టు పార్టీ దేశంలో సమసమాజ నిర్మాణం కొరకు పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు కార్మికులు కర్షకుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పోరాడుతుందని 98 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో త్యాగాలు పోరాటాలు చేసి విజయాలు సాధించిందని ఆయన అన్నారు. డిసెంబర్ 26న వ్యవస్థాపక దినోత్సవాన్ని జిల్లాలోని అన్ని పార్టీ శాఖలలో ఘనంగా నిర్వహించాలని జిల్లాలోని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. 2024 పార్టీ సభ్యత్వ పునరుద్ధరణ డిసెంబర్ 31వ తేదీ లోపు చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో అగ్రిగోల్డ్ ఉద్యమం, సామాజిక పెన్షన్ల పెంపుదల కొరకు రైతన్నల సమస్యలపై జరుగుతున్న ఉద్యమంలో కార్యకర్తలు ఆయా నియోజకవర్గాల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ మాచర్ల నియోజకవర్గ కార్యదర్శి మేకపోతు శ్రీనివాస రెడ్డి, మండల కార్యదర్శి షేక్ సైదా, పట్టణ కార్యదర్శి సూరే హనుమంతరావు, కమిటీ సభ్యులు మహిళా సమాఖ్య నాయకురాలు ఎ.నాగమణి కమిటీ సభ్యులు కూరాకుల శివయ్య ఇందూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి: సీపీఐ కార్యదర్శి మునగోటి





పెద్దకూరపాడు, మేజర్‌న్యూస్: మహిళలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదని అంగనవాడిలతో పెట్టుకున్న ఈ ప్రభుత్వానికి మనుగడ కష్టమేనని పెద్దకూరపాడు నియోజవర్గ సిపిఐ కార్యదర్శి ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు అన్నారు. అంగన్వాడీ కార్యకర్తల అచ్చంపేట మండల కేంద్రమైన కేంద్రమైన తహసిల్దార్ కార్యాలయంలో వద్ద 9వ రోజు ఆందోళనలకు శ్రీనివాసరావు సంఘీభావం తెలిపారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ లక్ష మంది అంగన్వాడీలు రోడ్డుకి ఆందోళన చేస్తుంటే ఈ ప్రభుత్వం పట్టించకపోవడం దుర్మార్గమన్నారు. ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రభుత్వం కంటే ఎక్కువ వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. మాట తప్పను మడం తిప్పను అని చెప్పుకుంటున్న సీఎం జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలో ఇచ్చిన న్యాయమైన కోరికలను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో వచ్చే ఎన్నికల్లో వారు ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం పోలీసులను పంపించడంతోపాటు అంగన్వాడి కేంద్రాలు తాళాలు పగలగొట్టి వాటిని స్వాధీనం చేసుకోవడం దుర్మార్గమన్నారు. తాళాలు పగలగొడితే రాబోయే ఎన్నికలలో అంగన్వాడీలు ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపిస్తా అన్నారు. అంగన్వాడీల26 వేతనాలు గ్రాడ్యుయేట్ ఐదు లక్షలకు ఇవ్వాలన్నారు పోరాటానికి సిపిఐ ఏ ఐ టి య సి సంపూర్ణ మద్దతు నియోజవర్గ ఎ ఐ టి యునాయకులు బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడి వెల్ఫేర్ సీనియర్ నాయకులు రేవతి శ్యామల ఇందిరా రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

**9వ రోజు ఉధృతంగా సాగుతున్న అంగన్వాడీల సమ్మె**

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: 9వ రోజు ఉధృతంగా సాగుతున్న అంగన్వాడీల సమ్మె అంగన్వాడి సెంటర్లను తాళాలు పగలగొట్టిన సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు వినతి వినూత్నమైన రీతిలో భిక్షాటన చేసి నిరసన తెలిపిన అంగన్వాడీలు.... ఇలా అనేక పలు కార్యక్రమాలు చేపట్టి నిర్వహిస్తున్నారు అంగన్వాడీలు... బుధవారం అంగన్వాడి లు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరవధిక సమ్మె తొమ్మిదవ రోజు ఉధృతంగా సాగుతుంది. ఇటీవల అంగన్వాడి కేంద్రాలను తాళాలు పగలగొట్టి తెరిచిన సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని స్థానిక మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ అప్పారావుకు వినతిపత్రం అందజేశారు. రోజువారి కార్యక్రమాల్లో భాగంగా బుధవారం పట్టణంలో అంగన్వాడీలంతా రెండు దళాలుగా ఏర్పడి భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టి వినూత్నమైన రీతిలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు గుజ్జర్లపూడి సుజాత, ఎస్ అహల్య ముప్పాళ్ళ, రాజుపాలెం,సత్తెనపల్లి మండలాల సెక్టార్ లీడర్లు చాముండేశ్వరి, భవాని, ధనలక్ష్మి, అంజలి ,జ్యోతి ,సిఐటియు మండల కార్యదర్శి పెండ్యాల మహేష్, డివైఎఫ్ఐ నాయకులు జడ రాజకుమార్ పాల్గొన్నారు.

## క్రోసూరు మాజీ సర్పంచ్ లీలావతి అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే నంబూరు

పెదకూరపాడు, మేజర్‌న్యూస్: క్రోసూరు మండలం క్రోసూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మరియు ప్రభుత్వ ఉపాధ్యాయుడు చిల్కా సురేష్ గారి మాతృమూర్తి లీలావతి మరణించారు. ఈరోజు వారి భౌతిక దేహాన్ని సందర్శించి వారి అంతిమయాత్రలో పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## ఏలూరి బ్యాంక్ ఖాతాదారుల సమావేశం



పిడుగురాళ్ల , మేజర్‌న్యూస్:పిడుగురాళ్ల పట్టణంలోని ఏలూరి బ్యాంకు నందు బుధవారం ఉదయం ఖాతాదారుల సమావేశం జరిగింది. ఏలూరి బ్యాంక్ ప్రారంభించి 21 సంవత్సరాలు అయిన సందర్భంగా స్థానిక శాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శంకర రావు, చీఫ్ మేనేజర్ శర్మ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యాంకు ఖాతాదారులకు బ్యాంకు కు సంబంధించిన పలు విషయాలపై వారు వివరాలు తెలిపారు. పిడుగురాళ్ల పట్టణంలో ఏలూరి బ్యాంకు విజయవంతంగా నడవడానికి కృషిచేసిన ఖాతాదారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## జోగీ జోగీ రాసుకుంటే రాలేది బూడిదే..!!

(మొదటి పేజీ తరువాయి)

ఆసుపత్రి వరకు ప్రదర్శన కొనసాగింది. ఈ సందర్భంగా జగన్ సార్... వన్స్ మోర్ అన్న నినాదంతో నరసరావుపేట మార్మోగిపోయింది. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పానుగంటి చైతన్య మాట్లాడుతూ, రాష్ట్రంలో వైయస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పార్టీలు, కులాలు, మతాలు చూడకుండా, కేవలం పేదరికం మాత్రమే చూసి అర్హత ఆధారంగా సంక్షేమం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రిగా దేశంలో జగన్ సరికొత్త చరిత్ర సృష్టించారని తెలిపారు. 2 లక్షల 40 వేల కోట్ల మేరకు సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి జగన్ అందజేసారని, దీని కోసం ఏ ఒక్కరైనా ఎవరికైనా ఒక్క పైసా లంచం ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. ఆకలి చూసి, కన్నీరు తుడవడమే సీఎం జగన్ కు తెలుసునని, చంద్రబాబులా రాజకీయాలు చేసి లబ్ధిదారుల ఎంపిక ఏనాడూ చేయలేదని, ఆత్మగౌరవంతో పథకాలు తీసుకునేలా పాలన సాగిస్తున్నారని ఆయన కొనియాడారు. పేదలకు గూడు, నీడ కల్పించాలన్న లక్ష్యంతో రూ. 12,800 కోట్లతో భూమి కొనుగోలు చేసి 32 లక్షల ఇళ్లు నిర్మాణం చేయడానికి ముఖ్యమంత్రిగా జగన్ సంకల్పించడం ఎంతో గొప్ప విషయమన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పాలనాపరమైన శాశ్వత సంస్కరణలను చేపట్టి పారదర్శకతను తీసుకువచ్చారన్నారు. ప్రజల జీవన స్థితిగతుల్లో పెను మార్పులు తెచ్చేందుకే నాడు - నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్య శ్రీ వంటి పథకాలలో జగన్ మార్పులు తెస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రజా ప్రయోజనాల కోసం ఏం చేశారన్న అంశాన్ని కాసేపు పక్కనబెడితే... "రాజకీయ నాయకుడు రాబోయే ఎన్నికల్లో గెలుపు కోసం ఆలోచిస్తాడు.. కానీ రాజనీతిజ్ఞుడు మాత్రం రాబోయే తరాల బంగారు భవిష్యత్తు కోసం ఆలోచిస్తాడు" అన్న మాటలు నిజం చేస్తూ... ముఖ్యమంత్రి వైయస్ జగన్ విప్లవాత్మకమైన సంస్కరణలతో రాష్ట్రమంతటా విద్యా కాంతులు విరజిమ్ముతున్నట్లు పానుగంటి చైతన్య ప్రకటించారు. ముఖ్యమంత్రి ముందు చూపు ఫలితంగా నేడు ప్రభుత్వ పాఠశాలలు ఆధునిక సాంకేతికతతో సరికొత్తగా రూపుదిద్దుకున్నాయని తెలిపారు. పేదింటి విద్యార్థులు కార్పొరేట్ విద్యార్థులకు ధీటుగా స్మార్ట్ ప్యానల్స్‌పై పాఠాలు వింటూ, ట్యాబుల్లో పాఠాలు చదువుతున్నారని చెప్పారు. వీటి ద్వారా మరింత నాణ్యమైన సాంకేతిక పాఠాలను నేర్పించేందుకు ఇంజనీరింగ్ విద్యార్థులను హైస్కూళ్లలో స్టైఫండ్‌తో కూడిన ఇంటర్న్‌షిప్‌నకు ప్రభుత్వం నాంది పలికిందని ఆయన వివరించారు. తాజాగా బుధవారం విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్న అర్హులైన 390 మంది విద్యార్థులకు 'జగనన్న విదేశీ విద్యాదీవెన' కింద రూ.41.60 కోట్లను క్యాంప్ కార్యాలయంలో బటన్ నొక్కడం ద్వారా ముఖ్యమంత్రి వైయస్ జగన్ జమ చేసినట్లు పానుగంటి వెల్లడించారు. వీరితో పాటు సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన 95 మంది, వారిలో తిరిగి మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించిన 11 మంది అభ్యర్థులకు 'జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం' కింద రూ.100.50 లక్షల ప్రోత్సాహకాన్ని కూడా సీఎం జమ చేసినట్లు ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో తమ బంగారు భవిష్యత్తు కోసం ఎంతో చేస్తున్న వైయస్ జగన్ మరో 30 సంవత్సరాల పాటు ఈ రాష్ట్రంలో సుపరిపాలన అందించాలని ఇటు విద్యార్థులు, అటు వారి తల్లిదండ్రులు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని పానుగంటి చైతన్య తెల్పి చెప్పారు. ర్యాలీలో విద్యార్థి విభాగం నేతలు వేణు, మహ్మద్, తల్లారి నవీన్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## సోమేపల్లి వెంకటసుబ్బయ్య, గాలిబ్‌షాతో సమావేశమైన మల్లెల రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, దివంగత మాజీ ఎమ్మెల్యే సోమేపల్లి సాంబయ్య కుమారుడు సోమేపల్లి వెంకటసుబ్బయ్యతో, పార్టీ సీనియర్ నాయకులు గాలిబ్‌షాతో నియోజకవర్గ ఇన్‌ఛార్జి మల్లెల రాజేష్ నాయుడు బుధవారం సమావేశం అయ్యారు. పట్టణంలోని పురుషోత్తమపట్నంలో జరిగిన కార్యక్రమంలో వీరు సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో పలువురు సీనియర్ నాయకులు మల్లెల రాజేష్ నాయుడు వెంట ఉన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మాచర్ల టౌన్, మేజర్ న్యూస్ : మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు నాయకులు బండ్ల మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ఈ నెల 26 నుంచి మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళ్ళనున్నట్లు తెలిపారు. ఈ మేరకు సమ్మెలోకి వెళుతున్నట్లు నోటీసును మున్సిపల్ మేనేజర్ అఫ్జల్ ఖాన్ బుధవారం మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ నాయకులు కొమెర రమణ, విజయకుమారి తదితరులు ఉన్నారు.

# ప్రతి పేదవాడు ఉన్నత విద్యను అభ్యసించాలి

(మొదటి పేజీ తరువాయి)

సర్వీసెస్ ప్రిలిమనరీ పరీక్షల్లో ఉత్తీర్ణత ఉత్తీర్ణత సాధించిన 95 మంది, వారిలో తిరిగి మెయిన్స్ లో ఉత్తీర్ణత సాధించిన 11 మంది అభ్యర్థులకు ప్రోత్సాహకంగా రూ.100.50 లక్షలను మొత్తం రూ. 42.60 లక్షలు విడుదల చేశారు. సివిల్ సర్వీస్ పరీక్షల్లో ప్రిలిమినరీ పరీక్ష పాసైన విద్యార్థులకు రూ. 1లక్ష ప్రోత్సాహకం.. మెయిన్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులైతే అదనంగా మరో రూ. 50 వేల ప్రోత్సాహకం అందిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ వర్గాల అభ్యర్థులు తమ లక్ష్యాన్ని చేరుకోవడానికి అవసరమైన శిక్షణతో పాటు వారు సొంతంగా ప్రిపేర్ అయ్యేందుకు ఆర్థికంగా తోడ్పాటు నందిస్తూ.. ఎలాంటి పరిమితి లేకుండా అభ్యర్థులు ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలు పాసైన ప్రతిసారీ నగదు ప్రోత్సాహకం అందిస్తున్నారు. గత ప్రభుత్వంలో సివిల్ సర్వీసెస్ ప్రైవేట్ కోచింగ్ సెంటర్లకు మేలు కలిగేలా అరకొరగా పథకాన్ని అమలు చేశారని, తమ ప్రభుత్వం లంచాలకు, వివక్షకు తావు లేకుండా అర్హులైన ప్రతి అభ్యర్థికీ లబ్ధి చేకూరుస్తూ నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తోందని తెలిపారు.

**ప్రతి పేదవాడికి విదేశీ విద్య**

కేవలం శ్రీమంతుల పిల్లలకే అందుబాటులో ఉన్న విదేశీ విద్యను పేద విద్యార్థులు సైతం అభ్యసించే వీలు కల్పిస్తూ.. QS వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ / టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్ ప్రకారం ఇంజనీరింగ్, మెడిసిన్, లా, జర్నలిజం మొదలైన 21 ఫ్యాకల్టీలలో టాప్-50 ర్యాంకుల్లో ఉన్న కళాశాలల్లో ప్రవేశం పొందిన ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనార్టీ విద్యార్థులకు రూ.1.25కోట్ల వరకు, ఇతర విద్యార్థులకు రూ.1 కోటి వరకు పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ చేస్తున్నారు. విద్యార్థులకు విమాన ప్రయాణం, వీసా ఖర్చులతో సహా చెల్లిస్తున్నారు. దీని ద్వారా ప్రపంచంలోని టాప్ 320కి పైగా అత్యుత్తమ కళాశాలల్లో ఉచితంగా చదువు కునేందుకు ఏపీ విద్యార్థులకు అవకాశం లభిస్తోంది. గడిచిన 10 నెలల్లో కేవలం "జగనన్న విదేశీ విద్యాదీవెన" క్రింద 408 మంది విద్యార్థులకు మొత్తం రూ. 107.08 కోట్లు ఆర్థిక సాయం అందించారు. వాషింగ్టన్ యూనివర్సిటీ సెయింట్ లూయిస్‌లో శ్రేయకు రూ.70 లక్షలు ఫీజు చెల్లిస్తున్నామని, యూనివర్సిటీ ఆఫ్ మిచిగన్ లో మరియంకు సీటు వచ్చిందని ఆమెకు రూ.67.50 లక్షలు ఫీజు చెల్లిస్తున్నామన్నారు. ఇలా 51 మంది పేర్లు ఉన్నాయని వివరించారు. సీటు వచ్చినా కూడా అక్కడికి వెళ్లి చదవడానికి ధైర్యం సరిపోని విధంగా ఫీజులు ఉన్నాయని, ఫీజులు కట్టడానికి ఎంత అప్పులు, ఎక్కడ చేయాలి, ఎలా రీ పే చేయాలనే సంశయం ప్రతి తల్లిదండ్రికీ ఉంటుందని, అటువంటి పరిస్థితి మార్చడానికి టాప్ కాలేజీలో సీటు వస్తే ప్రభుత్వం మీకు అన్ని రకాలుగా తోడుగా ఉంటుందన్న నమ్మకం, భరోసా కల్పిస్తూ, శాచురేషన్ పద్ధతిలో, ప్రతి ఒక్కరికీ మీరు స్ఫూర్తి అయ్యేలా ప్రభుత్వం సహకరిస్తుందన్నారు.

విదేశీ విద్యా దీవెనలో లబ్ధి పొందిన 408 మందిలో వార్షిక ఆదాయం రూ. 8 లక్షల్లోపు ఉన్న ప్రతి కుటుంబానికీ దేవుడిచ్చిన గొప్ప అవకాశం కింద సహయం, సహకారాలు అందుతున్నాయని చెప్పారు. లబ్ధిదారుల్లో ఎకనమికలీ బ్యాక్వర్డ్ సెక్షన్ నుంచి 45 శాతం ఉంటే, మిగిలిన 55 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అందరి పిల్లలు ఉన్నారని చెప్పారు

**పల్నాడు జిల్లాలో**

జిల్లాలో జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం" కింద 20 మంది విద్యార్థులకు రూ. 1,57,74,981 ఆర్థిక లబ్ధి చేకూరిందని జిల్లా కలెక్టర్ శివ శంకర్ తెలిపారు. జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకంగా జిల్లాలో ప్రిలిమ్స్ నలుగురు, ఒకరు మెయిన్స్ క్వాలిఫై అయ్యారు. వారిలో ఒకరు, ఈ బీసీ ఒకరు, బిసి- ఈ ఒకరు, EBC. మొత్తం 5 లక్షల 50 వేలు రూపాయలు లబ్ది చేకూరిందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి జెడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, సాంఘిక సంక్షేమ మరియు బీసీ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు , విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. పల్నాడు జిల్లాలో మెయిన్స్ కి వెళ్లే వాళ్లకి ఒక లక్ష, ఇంటర్వ్యూ కి వెళ్లే వాళ్లకి రూ. 50వేలు ఇన్సెంటివ్, పల్నాడు జిల్లా నుంచి ఐదుగురు వెళు న్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టినా, స్థానిక శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పౌడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, ముదిరాజు కార్పొరేషన్ చైర్మన్ స్వామి మాస్టర్ పాల్గొన్నారు.

# ప్రజలే నా బలం.. బలగం

(మొదటి పేజీ తరువాయి)

బాధ్యతను మంత్రి విడదల రజిని సహకారంతో విజయ తీరాలకు చేరుస్తానని స్పష్టం చేస్తున్నారు. నా బలం బలగం మొత్తం ప్రజలేనని చెబుతున్న రాజేష్ నాయుడు అన్ని వర్గాలకు చెందిన నాయకునిగా ముద్ర ఉంది. సామాజిక సమీకరణమే లక్ష్యంగా, బలహీన వర్గాలకు లక్ష్యంలో భాగంగా అన్ని వర్గాలకు సముచిత స్థానాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేపడుతున్న వ్యూహాత్మక చర్యలకు ప్రతిపక్షాలు సైతం విస్తుపోతున్నాయి. ఇదిలా ఉండగా, నియోజకవర్గ చరిత్రలో మొదటి సారి కాపు సామాజికవర్గానికి పట్టం కడుతున్న నేపథ్యంలో కాపు సామాజిక వర్గాల్లో సంబరాలు మిన్నంటాయి.

**ఒక్కతాటిపై నిలిచి గెలిపించుకుంటామంటున్న కాపులు అంటున్నారు**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలు రాజకీయంగా ఎంతో చైతన్యం కలిగిన వారు. ప్రతి ఎన్నికల్లోనూ ఇక్కడి ప్రజలు విలక్షణ తీర్పు ఇస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో స్థానిక ప్రజల అభీష్టాల మేరకు వైఎస్సార్ సీపీ ఎన్నడూ లేని విధంగా కొత్త కొత్త ప్రయోగాలు చేస్తూ గెలుపు గుర్రాలకే టికెట్లు కేటాయిస్తూ వస్తుంది. ఈ క్రమంలోనే ఇటీవల కాపు సామాజిక వర్గానికి చెందిన మల్లెల రాజేష్‌నాయుడును వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించారు. గత ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళ విడదల రజినికి టికెట్ కేటాయించి వినూత్న ప్రయోగానికి తెరతీసిన పార్టీ అధిష్టానం మరోసారి మల్లెల రాజేష్‌నాయుడు రూపంలో సరికొత్త ప్రయోగం చేసింది.

**ఒకే దెబ్బకు రెండు పిట్టలు..**

చిలకలూరిపేట నియోజకవర్గంలో మంత్రి విడదల రజినికి ముందు అన్ని రాజకీయ పార్టీలు కమ్మ సామాజిక వర్గానికే టికెట్లు కేటాయిస్తూ వచ్చాయి. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు ఈ ప్రాంతం నుంచి సీటు కేటాయించటం అసాధ్యంగా భావించాయి.



అయితే వైఎస్సార్ సీపీ గత ఎన్నికల్లో అత్యధిక శాతం ఉన్న బీసీలకు సీటు కేటాయించటం, విడదల రజిని విజయం సాధించటంతో పాటు రాష్ట్ర మంత్రిగా కూడా స్థానం పొందిన విషయం విదితమే. ఈ క్రమంలోనే నియోజకవర్గంలో ప్రాధాన్యత ఉన్న కాపు సామాజిక వర్గానికి చెందిన మల్లెల రాజేష్‌నాయుడు ను అనూహ్యంగా తెరమీదకు తెచ్చారు. దీంతో ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లు ఇటు కాపు సామాజిక వర్గాన్ని ఆకర్షించే ప్రయత్నం చేస్తునే, మరోవైపు టీడీపీ పొత్తుతో ముందుకు సాగు తున్న జనసేనలో ఉన్న కాపులకు చెక్ పెట్టారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**సేవాతత్పరుడు మల్లెల రాజేష్‌నాయుడు**

యువకుడు, స్థానికుడు కావడంతో పాటు రాజకీయ కుటుంబ నేపథ్యం ఉన్న మల్లెల రాజేష్‌నాయుడును వైఎస్సార్ సీపీ సమన్వయ కర్తగా నియమించారు. గతం నుంచి ఈ ప్రాంత ప్రజలతో మమేకమై ఉన్న పారిశ్రామికవేత్త మల్లెల రాజేష్ నాయుడు పేట ప్రజలకు సుపరిచితుడే. తండ్రి నుంచి అలవడిన దానగుణాన్ని కొనసాగిస్తునే మరోవైపు దీన్ని ఇంకా విస్తృతం చేయాలన్న ఆలోచనతో ఎంఆర్ ఫౌండేషన్ స్థాపించాడు. అది మొదలు ప్రజల ప్రతి కష్టంలో తాను తోడై నిలిచాడు. ప్రతి అవసరం లోనూ అండగా కదిలాడు. ఇది ఇలా ఉంటే.. నియోజకవర్గంలోని కాపు సామాజిక వర్గ ప్రజలకు తాను పెద్దన్నగా కొనసాగుతున్నారు. గతం నుంచి తండ్రి మల్లెల సత్యనారాయణ లక్షణాలను పుణికిపుచ్చుకున్న రాజేష్‌నాయుడు కాపు సామాజిక వర్గానికి సంబంధించిన ప్రతి కార్యక్రమంలోనూ ముందుండి నిలిచారు. దేవాలయాల నిర్మాణాలు, దసరా, వినాయకచవితి ఉత్సవాలకు , గ్రామాల్లో జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందజేశారు. దీంతో పాటు ఆ సామాజికవర్గంలో ఉన్నత విద్యనభ్యసిస్తూ ఆర్థిక స్థోమత లేక చదువు ఆపేసిన వారిని గుర్తించి వారి కోసం ఎన్నో ప్రత్యేక కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. అనారోగ్య సమస్యలు, శస్త్రచికిత్సల కోసం ప్రతినిత్యం మల్లెల రాజేష్‌నాయుడు తన సకారం అందజేస్తునే ఉన్నారు.

**కాపు సామాజిక వర్గంలో హర్షం**

మొట్టమొదటి సారిగా కాపు సామాజిక వర్గానికి చెందిన మల్లెల రాజేష్‌నాయుడుకు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్తగా అవకాశం రావడంతో ఆ వర్గంలో హర్షం వ్యక్తం అవుతుంది. నియామక సమాచారం తెలియగానే నియోజకవర్గంలో కాపు సామాజిక వర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో అభిమానులు చేరుకొని అభినందనలు తెలిపారు. మేము మీవెంటే అంటూ ఆయన అడుగులో అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నారు. వివిధ గ్రామాల్లో అంతర్గత సమావేశాలు ఏర్పాటు చేసుకొని తమ నాయకుడికి అండగా నిలవాల్సిన అవసరాన్ని పెద్దలు వివరిస్తున్నారు. పార్టీలకు అతీతంగా మల్లెల రాజేష్‌నాయుడు తమ సామాజిక వర్గానికి అండగా నిలబడ్డాడు .. కాబట్టి అంతా ఒక్కటే ఆయన విజయానికి ముందుకు సాగాలని నిర్ణయించారు.

# వైసీపీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్,జగన్ పుట్టినరోజు వేడుకలు

## మల్లెల రాజేష్ నాయుడు



చిలకలూరిపేట,మేజర్‌న్యూస్: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మల్లెల రాజేష్ నాయుడు, పార్టీ నాయకులు ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు, సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు.ఈ సందర్భంగాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా రాజేష్ నాయుడు మాట్లాడుతూ.. గురువారం ఉదయం స్థానిక పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల కేక్ కటింగ్, మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా ప్రభుత్వాసుపత్రి, వృద్ధాశ్రమాలలో అన్నదానం, సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పట్టణంలోని పాత పశువులసంత ప్రక్కన ఉన్న గోల్కొండ గార్డెన్స్ లో సాయంత్రం 6 గంటల నుండి సెమీ క్రిస్మస్ వేడుకలు జరగనున్నట్లు వెల్లడించారు. గతంలో చిలకలూరిపేట ప్రాంతంలో ఎన్నడు జరగని విధంగా సెమీక్రిస్మస్ వేడుకలు భారీస్థాయిలో నిర్వహించనున్నట్లు వివరించారు.20వేల మంది మహిళలకు చీరల పంపిణీ ఉందన్నారు. నియోజకవర్గంలోని పాస్టర్లు అందరికి దుస్తుల పంపిణీ ఉంటుందన్నారు.ఇదే వేదికపై భారీ క్రిస్మస్ కేక్, సీఎం పుట్టినరోజు వేడుకల కేక్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.క్రిస్తు జననం, నాటికలు ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజానీకం ఇదే ఆహ్వానంగా భావించి పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ క్లస్టర్-1 అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్ , బండారు జయ కుమార్, కొచ్చర్ల కిషోర్ , బుల్లబ్బాయి, మైలా రాజేష్, మర్ధు , గుంజి వీరాంజనేయులు , రామిశెట్టి శివప్రసాద్ పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాల మధ్య క్రిస్మస్ జరుపుకోవాలి: ఎమ్మెల్యే పిఆర్కె



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్:డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు జరుపుకునే క్రిస్టమస్ పండుగ ప్రతి క్రైస్తవ కుటుంబం ఆనందోత్సవాలు జరుపుకోవాలని ప్రభుత్వ విప్ పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆకాంక్షించారు. క్రిస్టమస్ పండుగ సందర్భంగా మాచర్ల పురపాలక సంఘం తరపున క్రైస్తవులకు అందజేసే 75 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మత పెద్దలకు పార్టీ కార్యాలయంలో బుధవారం అందజేశారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద పండుగ క్రిస్మస్

### సభ ఏర్పాట్లు వైసిపి ఇంచార్జ్ మల్లెల రాజేష్ నాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజలకు పిలుపు



చిలకలూరిపేట, అమరావతి: జగన్ పుట్టినరోజు వేడుకలు మరియు సెమీ క్రిస్మస్ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చెకచెక జరుగుతున్నాయి.ఆయా ఏర్పాట్లను బుధవారం మల్లెల రాజేష్ నాయుడు , పార్టీ నాయకులు పరిశీలించారు. క్రిస్మస్ వేడుకలకు భారీ స్టేజీ నిర్మాణం చేస్తున్నారు.వంద అడుగుల ఎల్ఈడీ తెర స్టేజ్‌పై ఏర్పాటుచేయను న్నారు.సభాప్రాంగణంలో వీక్షకులకు అసౌకర్యాం కల్గకుండా ఎల్ఈడీ తెరలు ఏర్పాటు చేస్తున్నారు.20 వేలమంది మహిళలకు చీరల పంపిణీ, నియోజకవర్గంలోని పాస్టర్లు అందరకు దుస్తుల పంపిణీ చేయనున్నారు.50 అడుగుల భారీ కేక్ కటింగ్ కార్యక్రమం సభావేదికపై జరగనున్నది.25 వేల మందికి ప్రేమవిందు ఏర్పాటు చేస్తున్నారు.కనులు మిరుమిట్లు గొలిపేలా విద్యుత్ దీపాల వెలుగులతోపాటు సభాస్థలికి ఇరువైపుల భారీ క్రిస్మస్ ట్రీ, స్టార్ ఏర్పాటు చేస్తున్నారు.ఆయా పనులను త్వరితగతిన పూర్తిచేయాలని రాజేష్ నాయుడు సిబ్బందికి సూచించారు.పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, నాయకులు పంగులూరి వెంగళరాయుడు, కొచ్చర్ల కిశోర్,మైలా రాజేష్, మర్ధు, బండారు జయకుమార్, గుంజి వీరాంజనీయులు, రామిశెట్టి శివప్రసాద్, తులం సుధాకర్, రహంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 22న వాగ్దేవి డిగ్రీ కాలేజిలో మెగా జాబ్ మేళా



నరసరావుపేట,మేజర్‌న్యూస్:ఈ నెల 22న నరసరావుపేట వాగ్దేవి డిగ్రీ కాలేజిలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. 2021 నుంచి 24 వరకు ఐటీఐ, డిప్లొమా మరియు డిగ్రీ విద్యార్హత గల విద్యార్థులకు మొత్తం 10 కంపెనీలలో 900 లకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికలలో ఆసక్తి ఉన్న యువతీ, యువకులు ఈ నెల 22న ఉదయం 9:00 గంటలకు కళాశాలలో మీ పేరును రిజిస్టర్ చేసుకోవాలని అన్నారు. ప్రాంగణ ఎంపికలలో ఎంపికైన వారికీ శాలరీ రూ .1.8 నుండి రూ .2.8 లక్షలు వరకు ఉంటుందని తెలిపారు కావున విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ కపిలవాయి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# పార్లమెంటు భద్రతా వైఫల్యం పై కాంగ్రెస్ పార్టీ నిరసన



మాచర్ల, మేజర్‌న్యూస్: ఇటీవల పార్ల మెంట్లో జరిగిన భద్రత వైఫల్యంపై మాచర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ యరమల రామచం ద్రారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని రామా టాకీస్ లైన్ లో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పార్లమెంటులో జరిగిన భద్రతా వైఫల్యం దేశంలోని యువతకు బిజెపి పై ఉన్న అసంతృప్తికి నిదర్శనం అని అన్నారు. ఘటనకు కారకులైన వారిని ఆగంతకులకు పాసులు ఇచ్చిన బీజేపీ ఎంపీ పై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. దేశంలో యువత నిరుద్యోగంతో ఉద్యోగాలు లేక ఉపాధి లేక ఉన్నత చదువులు చదివి ఏ విధంగా ఇబ్బంది పడుతున్నారో, వారిలో కేంద్రంలో ఉన్న బిజెపి పై ఉన్న తీవ్ర అసంతృప్తికి నిదర్శనంగా కనబడుతుందని, ఈ విషయంపై ప్రతిపక్ష సభ్యులు పార్లమెంటులో మోడీ, అమిత్ షా సమాధానం చెప్పలేకపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు నాగరాజు, జివి సత్యనారాయణ, షేక్ షకీర్ అలీ, దొడ్డ శీను, కొమ్ము కోటేశ్వరరావు నాసర్ వలి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ప్రతినిధులతో మల్లెల రాజేష్ నాయుడు



నాదెండ్ల, మేజర్‌న్యూస్: రాజేష్ నాయుడు మాట్లాడుతూ స్వయం సహాక సంఘాల రుణాలు సకాలంలో అందించి మహిళల అభివృద్ధికి సిబ్బంది పాటుపడాలని సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తెలియజేయాలని సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీఇచ్చారు. అదేవిధంగా పట్టణంలోని ఎన్నార్టీ రోడ్డులో ఉన్న పాతపశువుల సంతప్రక్కన ఉన్న గోల్కొండ గార్డెన్స్ లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు, సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.ఈ వేడుకలకు పాస్టర్లు, విశ్వాసులు,ప్రజలు అందరు హాజరై ప్రేమవిందు స్వీకరించాలని కోరారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రఫాని, కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, వీరంజి, సి ఎం ఎం మాలతి, రవి కుమార్, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## వడ్లాన అంకమ్మరావుని పరామర్శించిన మల్లెల రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు యడ్లపాడు మండలం తుర్లపాడు గ్రామానికి చెందిన వడ్లాన అంకమ్మరావుగారిని పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మల్లెల రాజేష్ నాయుడు బుధవారం పరామర్శించారు. ఇటీవల అంకమ్మరావుకు బైపాస్ సర్జరీ జరరగా..ఆయన ఇంట్లో విశ్రాంతిలో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న రాజేష్ నాయుడు అంకమ్మరావు నివాసగృహానికి వెళ్ళి, ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతి చెందిన జనసేన కార్యకర్త కుటుంబానికి అండగా కొంజేటి నాగ శ్రీను

వినుకొండ, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు రాంబాబు పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్ వద్ద ఆర్టీసీ బస్సు డీ కొనటం వలన ప్రమాదవశాత్తు మృత్యువాత పడ్డారు. విషయం తెలిసిన నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను పట్టణంలోని ఏబీఎమ్ కాంపౌండ్ లోని వారి ఇంటి కి వెళ్ళి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. మృతి చెందిన రాంబాబు కు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఉన్నందున వారికి పార్టీ నుంచి 5లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వస్తుంది అని కుటుంబసభ్యులకు తెలియజేశారు. భవిష్యత్తులో మీకు జనసేన పార్టీ తరుపున ఎల్లప్పుడు అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి నక్క రమణారావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి పారెళ్ళ అభిమన్యు,టౌన్ అధ్యక్షుడు యూసఫ్ పఠాన్,వినుకొండ మండల ఉపాధ్యక్షులు గండికోట మణికంఠ ,తిరుమల, చిరం జీవి, బాజీ,శశి,గోపి,మరియు పట్టణ,మండలస్థాయినాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.



## నేడు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో భారీ వేడుకలు



పెదకూరపాడు మేజర్‌న్యూస్: పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో గురువారం నియోజక వర్గంలో వున్న 108 గ్రామాలలో సెమీక్రిస్మస్ ముఖ్యమంత్రి జనహృదయ విజేత జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది తెలియజేశారు. ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని లక్ష మందికి అన్నధాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. చరిత్రలో నిలిచిపోయేలా కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ వేడుకలకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాట్లు సిద్ధం అయినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని గ్రామాల వైకాపా నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలని కోరారు.

## పల్నాడు జిల్లా వైసిపి యువజన విభాగం సెక్రటరీగా కొండా బ్రహ్మారెడ్డి



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా వైఎస్‌ఆర్సిపి యువజన విభాగం సెక్రటరీగా మాచర్ల పట్టణానికి చెందిన కొండా బ్రహ్మారెడ్డిని నియమిస్తూ పార్టీ ఉత్తర్వులు జారీచేసింది. బ్రహ్మారెడ్డి మొదటినుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి క్రియాశీలక కార్యకర్తగా వ్యవహరిస్తూ పిన్నెల్లి సోదరులకు సైనికుడిలా పనిచేస్తూ గుర్తింపు పొందారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యాక్షులు పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి, పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి. రామకృష్ణారెడ్డిలకు బ్రహ్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పల్నాడు జిల్లా వైఎస్‌ఆర్సిపి యువజన విభాగం సెక్రటరీగా నియమితులైన బ్రహ్మారెడ్డికి మిత్రులు శ్రేయోభిలాషులు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా కేక్ కట్ చేసిన టీడీపీ శ్రేణులు



పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్ డిసెంబర్ 20 ι తెలుగు దేశం పార్టీ యువ సారథి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగించుకొని బుధవారం విశాఖ జిల్లా పోలేపల్లి వద్ద విజయోత్సవ సభ జరుగుతున్న సందర్భంగా పిడుగురాళ్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు కేకును కట్ చేసి స్వీట్లు పంచుకొని విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల పట్టణ పార్టీ అధ్యక్షులు పాండురంగ శ్రీను, పల్నాడు జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్‌అలీ, నియోజకవర్గ అధికారప్రతినిధి వడ్డవల్లి సాంబశివరావులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం అనే పేరుతో పాదయాత్రను ప్రారంభించి 226 రోజులపాటు 97 నియోజకవర్గాల్లో 3132 కిలోమీటర్లు నిర్విరామంగా పాదయాత్ర చేస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను కలుసుకుంటూ ఈ అరాచక వైసీపీ చేస్తున్న అరాచకాలను ఎండగడుతూ ఈ వైసీపీ పాలనలో దౌర్జన్యాలకు గురికాబడిన, నష్టపోయిన ప్రజానీకాన్ని, బాధపడ్డ బాధాతప్త హృదయాలను ఓదారుస్తూ అన్ని సామాజిక కుల వర్గాలను కలుసుకొని వారి బాధలను వింటూ 2024లో నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో ప్రజారంజక పాలన అందివ్వడానికి, నవశకానికి నాంది పలకడానికి దోహదపడిందన్నారు.నారా లోకేష్ పాదయాత్రకు ఈ వైసీపీ ప్రభుత్వం వైసీపీ నాయకులు అడుగడుగున ఆటంకం కలిగించినా కూడా.. సాగనిస్తే పాదయాత్ర అడ్డుకుంటే దండయాత్ర అంటూ వైసీపీ నాయకులకు హెచ్చరిస్తూ, కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ శ్రేణులను ఉత్తేజ పరుస్తూ యువ నాయకుడిగా రాటుదేలి ఈ దుష్టపాలనను అంతమొందించి భావితరాలకి భవిష్యత్తు నందించే ప్రజా రంజక పాలనను అందివ్వడానికి ఈ రాష్ట్రానికి నారా చంద్రబాబునాయుడు నాయకత్వం ఎంతో అవసరమన్నారు. అడుగడుగునా పాదయాత్రలో నీరాజనాలు పలికిన ప్రజలందరికీ పిడుగురాళ్ల తెలుగుదేశం పార్టీ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పాండురంగ శ్రీను, రాష్ట్ర మైనార్టీ విభాగ ఉపాధ్యక్షులు షేక్ బాబావలి, రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు కనిగిరి శ్రీను, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పణితి రవి కుమార్, పల్నాడు జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పణితి కృష్ణ, గురజాల నియోజవర్గ అధికార ప్రతినిధి వడ్డవల్లి సాంబశివరావు, పల్నాడు జిల్లా వడ్డెర సాధికార సమితి అధ్యక్షులు వేముల అంజి, పట్టణ అధికార ప్రతినిధి మంద డేవిడ్ రాజు, పార్టీ సీనియర్ నాయకులు కోట హరి, వివి. నాగేశ్వరరావు, కొమ్మినేని రామచంద్రరావు, క్లస్టర్ ఇంచార్జ్ పిల్లి చెన్నారావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలకా చిన్న, పట్టణ బీసీ అధ్యక్షులు వల్లెపు రామకృష్ణ, పట్టణ మైనార్టీ అధ్యక్షులు షేక్ మస్తాన్వలి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఐతం దేవదానం, పట్టణ వడ్డెర సమితి అధ్యక్షులు కుంచపు శీను, బత్తుల శీను, యామిని వెంకట్రావు, అంజి నాయక్, బిజిలి వెంకట్రావు, వర్ల రత్నం, మంచికల్లు శివ, కొట్టు భాష, కుక్కమూడి జార్జి, చల్లగుల్ల పేతురు, యలగాల వెంకటేశ్వర్లు,సాగరు, ఎస్ఆర్ఎంటి సుబ్బారావు, పలుచూరి ధనుంజయ్, నీరుమళ్ళసత్యం, ప్రసాదు,షేక్ ఖుర్షీద్, చల్లగుల్ల రూబిన్, రామయ్య,షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి గణిత పరీక్షలో వివేకానంద విద్యార్థుల ప్రతిభ



పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర స్థాయిలో గణిత విభాగంలో జరిగిన పరీక్షలో పట్టణానికి చెందిన వివేకానంద స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాటశాల డైరెక్టర్ రామకృష్ణ బుధవారం తెలిపారు. బుధవారం విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో వివరాలు వెల్లడించారు.ఏఐఎంఏ డి అసోసియేషన్ ఫర్ ఇంప్రూవ్మెంట్ ఆఫ్ మాథ్స్ ఎడ్యుకేషన్ అధ్వ ర్యంలో గత నెల నవంబర్ 25వ తేదీన రాష్ట్రస్థాయిలో ఐదు నుండి పదవ తరగతి వరకు గణిత విభాగంలో పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ ప్రతిభా పరీక్షకి పల్నాడు జిల్లా నుంచి 6000మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలో వివేకానంద పాఠశాల నుంచి 72మంది విద్యార్థులు పాల్గొనగా 12 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించారన్నారు.జిల్లాస్థాయి ర్యాంకులు సాధించిన ప్రతి విద్యార్థికి డైరెక్టర్ రామకృష్ణ, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. పల్నాడు ప్రాంతంలో పోటీ పరీక్షలకు చిరునామాగా రామకృష్ణ సుపరిచితులే. గతంలోనూ వివేకానంద పాటశాలల విద్యార్థులు మండల, జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించారు. నేటి సాంకేతిక, అధునాతన విద్యా విధానానికి తగినట్లుగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో డైరెక్టర్ రామకృష్ణ అనుభవజ్ఞులుగా పేరొందారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



రెంటచింతల మేజర్‌న్యూస్: రానున్న క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెదేపా పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెదేపా ఎస్సీ సెల్ మాచర్ల నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి రవి తెలిపారు.లోక రక్షకుడు యేసు ప్రబోధాలు సర్వ మానవాళికి రక్షణ కవచాలని, క్రీస్తు ప్రవచనాలను తెలియజేసే సెమీ క్రిస్మస్ వేడుకల్లో తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని ఆయన వెల్లడించారు. ఈ మేరకు మండల కేంద్రమైన రెంటచింతలలోని లూథరన్ క్రీస్తు దేవాలయ ప్రాంగణంలో సెమీ క్రిస్మస్ వేడుకల ఆహ్వాన పత్రికలను ఆయన సహ విశ్వాసాలతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు.నియోజకవర్గంలోని క్రైస్తవ సోదరులు, విశ్వాసులు, దైవ సేవకులు, వివిధ ప్రార్ధన మందిరాల పాస్టర్లు క్రిస్మస్ సంబరాల్లో పాల్గొనేందుకు ఆహ్వానిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.కార్యక్రమంలో గొంటు సుమంత్ రెడ్డి,మూలి రాజారెడ్డి,మారాసు శ్రీను,డేగల జ్ఞానయ్య,బాలేసు మరియదాసు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మార్మోగిన అయ్యప్ప నామస్మరణ



రెంటచింతల మేజర్‌న్యూస్: స్వామియే శరణమయ్యప్పా.. స్వామి శరణం అయ్యప్పా.. అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణలతో మండల కేంద్రమైన రెంటచింతలలోని ఆంజనేయస్వామి మాన్యం మంగళవారం రాత్రి మార్మోగింది. గత రాత్రి భక్తులు హరిహర సుత అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమాన్ని భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. అరటి బోదెలతో మండపం ఏర్పాటు ప్రత్యేక ఆకర్షణ కాగా అందులో ఉత్సవమూర్తిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద మంత్రోచ్ఛారణల నడుమ గురుస్వామి ఆంథోనీ వరప్రసాద్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరిగిన పడిపూజ మహోత్సవంలో స్వామి వారికి అభిషేకాలు, పుష్పార్చ నలు, విశేష పూజలు జరిగాయి.ఈ సందర్భంగా ఉత్సవ మూర్తికి చందన,భస్మ, కుంకుమ, అటుకులు, బెల్లంతో పంచామృతాభిషేకం నిర్వహించారు. 18 మెట్లను వెలిగించి హారతులు ఇచ్చారు. అయ్యప్ప శరణమయ్యప్ప అంటూ పడిమెట్ల పాట పాడుతూ భక్తులు భజనలు చేశారు. గురుస్వాములు ఏర్పాటు చేసిన అగ్ని గుండంలో పలువురు భక్తులు నడుస్తూ భక్తిభావం చాటుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు. అయ్యప్ప శరణు ఘోష,దీక్షాపరుల నృత్యాలు,భక్తి గీతాలాపనలు, అయ్యప్ప స్వామి నామస్మరణతో పరిసర ప్రాంతం ఆధ్యాత్మిక పరవశమైంది.పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు,భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తల దీక్షకి టిడిపి సంఘీభావం



ఈపూరు, మేజర్‌న్యూస్: ఒక్క ఛాన్స్ అడుక్కొని అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని పల్నాడు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు బుధవారం అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద సమ్మె చేస్తున్న అంగనవాడి వర్కర్లు, హెల్పర్లకు తెలుగుదేశం నాయకులు బుధవారం సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా జగ్గారావు మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు న్యాయపరమైన కోరికలను కూడా తీర్చకుండా ప్రభుత్వం భేషజాలకు పోతూ ఇబ్బంది పెట్టటం సరికాదన్నారు. ప్రతి ఒక్కరికి మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి అభివృద్ధిని ఒక పది సంవత్సరాలు వెనక్కి నెట్టేసిందని అన్నారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసు నుంచి గ్రామ కూడలి వద్దకు ర్యాలీగా తరలి వెళ్లి, మానవహారం గా ఏర్పడి నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు హనుమంత్ రెడ్డి, టిడిపి నాయకులు గోపువారిపాలెం సర్పంచ్ గోనుగుంట్ల శ్రీనివాసరావు, కాట%శీ% వెంకట కోటేశ్వరావు, ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, మోషే తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ హెల్ప్ లైన్ పై అవగాహన




పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్: చైల్డ్ హెల్ప్ లైన్ పై అవగాహన కార్యక్రమం బుధవారం పిడుగురాళ్ల రైల్వే స్టేషన్‌లో జరిగింది. చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల రైల్వే పోలీస్ ఇన్స్పెక్టర్ నాగార్జున రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలుల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. బాలలను అక్రమ రమణా, బాల కార్మికులను వినియోగించడం నేరమన్నారు. ఇతర ప్రాంతాల నుండి మైనర్ బాలులను తీసుకు వచ్చి ఫ్యాక్టరీలు, ధర్మాగారాలు, దుకాణాలలో పనులు చేస్తున్నారన్నారు. అటువంటి వారిని గుర్తించి చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు. బాలల పరిరక్షణ నిలయానికి తరలిస్తామని తెలిపారు. అలాగే చెడు వ్యసనాలకు బానిసలైన బాలలను గుర్తించి హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. ఈ కార్యక్ర మంలో ఇన్స్పెక్టర్ నాగార్జున రావు మాట్లాడుతూ రైల్వే ఆస్తుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, రైల్వే స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే రైళ్లలో అక్రమంగా మైనర్ బాలలు, బాలికలను రవాణా చేస్తే వారిపై కేసుల నమో దు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఏఎస్ఐ క్రీస్తు దాసు, చైల్డ్ హెల్ప్ లైన్ పర్యవేక్షకులు సరస్వతి, ఖాజాబీ, చెలిశా తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు జనసేన పార్టీ ఆర్థిక సాయం



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: ప్రమాదవశాత్తు గాయపడి ఐదు సంవత్సరాలుగా మంచంలో ఉంటున్న జాల. పవన్ కు జనసేన పార్టీ తరపున 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజ రమేష్ అందజేశారు. బుధవారం 9వ వార్డు వీర మహిళ ప్రసన్న లక్ష్మి పిలుపుమేరకు రజక కాలనీలో నివాసం ఉంటున్న జాల రాజ్యలక్ష్మి కుమారుడిని స్థానిక నాయకులు పరామర్శించారు. ఇంటి గోడ కూలి వెన్నుముక దెబ్బతినడంతో ఐదు సంవత్సరాలు నుంచి మంచంలోనే ఉంటు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నాడని, ఆమె తల్లి ఒంటరి మహిళ కావడంతో వైద్య ఖర్చుల ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని ప్రసన్న పార్టీ సమన్వయకర్త రాజ రమేష్ కు తెలియ చేశారు. పవన్ ను పరా మర్శించిన రాజా రమేష్ వైద్య ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పార్టీ తరపున అందజేశారు. ఈ కార్యక్రమంలో చిలక లూరిపేట నియోజకవర్గ నాయకులు షేక్ మునీర్ హసన్, పఠాన్ ఖాదర్ బాషా, లీలా కిషోర్, సాంబ, సూర్య, పసుపులేటి సాయి, మస్తాన్, వెంకటేష్ ,సుభాని జనసేన పార్టీ వీర మహిళ లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీనిర్వహించకుంటే నిరుద్యోగుల ఆగ్రహానికి గురవ్వక తప్పదు

### ఎఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని




చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగ లోకానికి తీవ్ర అన్యాయం చేసిందని ఏ ఐ వై ఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని అన్నారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండి పాదయాత్ర చేసే సమయంలో నిరుద్యోగులకు ఉద్యోగ హామీల వర్షం కురిపించారని, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని, మెగా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేస్తానని, హామీ ఇచ్చినటువంటి జగన్మోహన్ రెడ్డి, వైసిపి ప్రభుత్వం ఏర్పాటయ్యాక హామీలన్నీ తుంగలో తొక్కారని విమర్శించారు. వేలకు వేలు కోచింగ్ సెంటర్లకు ఫీజులు చెల్లిస్తూ, తల్లిదండ్రులకు భారం అవుతూ దిక్కుతోచని స్థితిలో నిరుద్యోగులు ఉన్నారని తెలిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానం ద్వారా విద్యార్థులు మాత్రమే నష్టపోవడం లేదని, నిరుద్యోగులు సైతం నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెంటనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించి మెగా డిఎస్సి నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రానున్న 2024 ఎన్నికల్లో నిరుద్యోగుల ఆగ్రహానికి గురవ్వక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన నాయకులు మల్లికార్జున, నవీన్, అరుణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ కమిటీ సమావేశం



మాచర్ల, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ 99 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాదరావు అన్నారు. స్థానిక సిపిఐ కొమెరా వీరాస్వామి భవన్ లో బుధవారం జరిగిన పట్టణ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వరప్రసాదరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల మనుగడ కోసం నిలిచిన ఏకైక పార్టీ సీపీఐ అని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి నేటికీ 98 సంవత్సరాలు నుండి 99 లో అడుగుపెట్టిందన్నారు. భూమి, భుక్తి, బడుగు జీవుల విముక్తి కోసం జరిపిన నాటి తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచటం జరిగిందన్నారు. రక్తం చిందించిన ఎందరో అమరవీరుల త్యాగ ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిం దని, ఆ ఫలాలు అందరికీ దక్కకుం డా, కేవలం కొందరు పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళ్లిపోవడం జరిగింద న్నారు. ఏరియా సెక్రటరీ మేకపో తుల శ్రీనివాసరెడ్డి మాట్లాడు తూ పాలకులు ఎందరు మారినా పల్నాడు అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. ఎర్రగొండపాలెం, వినుకొండ, మాచర్ల మూడు నియోజకవర్గాల రైతాంగం సస్య శ్యామలానికి వరికపూ డిశెల ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరి స్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాట ంలో కార్మికులు, ప్రజలు, అభిమా నులు భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కార్మికులు తదిత రులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్. ఐ.సి వార్షికోత్సవం



నాదెండ్ల, మేజర్ న్యూస్ ఎల్.ఐ.సి. ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా, సిఐటియు అనుబంధ సంస్థ 20 సంవ త్సరాలు పూర్తి చేసుకుని 21వ సంవత్సరములోకి అడుగుపెట్టిన సందర్భంగా స్థానిక ఎన్.ఆర్.టి. సెంటర్లో గల ఎల్.ఐ.సి. కార్యా లయంలో బుధవారం ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీ ట్స్ పంపిణీ చేసారు. అనంతరం యూనియన్ అధ్యక్షులు చేవూరి కృష్ణ మూర్తి మాట్లాడుతూ ఏజెంట్ల సమస్యలను పరిష్కరించు కుంటు ఎన్నో హక్కులను సాధించుకున్నా మన్నారు. మరో ముఖ్య అతిథి మచిలీపట్నం డివిజన్ జాయింట్ సెక్రెటరీ గ్రంధి వీరయ్య మాట్లాడుతూ ఏజెం ట్లకు మూడు లక్షలుగా ఉన్న గ్రా ద్యుటీని ఉద్యమాల ద్వారా ఐదు లక్షల రూపాయ లకు పెంచుకో గలిగామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సూర బోయిన వీర బ్రహ్మం, కోశాధికారి నల్లపనేని సాంబశివరావు ఏజెం ట్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జీసస్ ప్రామిసెస్ ఇవాలింజికల్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు



మాచర్ల, మేజర్‌న్యూస్: మాచర్ల పట్టణంలోని శ్రీశైలం రోడ్లో ఉన్న జీసస్ ప్రామిసెస్ ఇవాలింజికల్ చర్చిలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపుతున్నట్లు పాస్టర్ పి. మరియదాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ సెమీ క్రిస్మస్ వేడుకలను పురస్క రిం చుకుని క్రిస్మస్ సందేశాలతో కూడిన పాటలు నాటికలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రేమ విందు ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నా రు.

**సెంటినరి తెలుగు బాప్టిస్టు టౌన్ చర్చిలో ....**

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి క్రిస్టియన్ పేట 8 వ వార్డు లోని సెంటినరి తెలుగు బాప్టిస్టు టౌన్ చర్చిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడు కలు జరిగాయి. ఈ సెమీ క్రిస్మస్ వేడుకలో టి.మధు, సంఘ కాపరి డేనియల్ బాబు, టి నతానియల్, చర్చి సభ్యులకు క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బలిజపల్లి సురేష్ కుమార్, కాకి జాలయ్య, గుజ్జర్లపూడి రూబేను, కోట దేవరాజు, జొన్నలగడ్డ హుస్సేన్, గుజ్జలపూడి సాగర్, చింతపల్లి అజయ్ కుమార్, గుజ్జర్లపూడి దినకర బాబు, గుజ్జలపూడి ఏసోబు, స్త్రీలు సమాజం సండే స్కూల్ వారు పాల్గొన్నారు.

## అంగనవాడీల నల్ల బ్యాడ్జీలతో నిరసన



వినుకొండ, మేజర్‌న్యూస్: పట్టణంలోని 9వ రోజుకు చేరిన నిరసన సమ్మె అంగనవాడీల నల్ల బ్యాడ్జీలతో నిరసన దీక్ష మరియు ఆర్జీవి దిష్టిబొమ్మ దగ్ధం పట్టణంలో నరసరావుపేట రోడ్డు సురేష్ మహల్ వద్ద సీఐటీసీ , ఏఐటీయూయూ , వినుకొండ ప్రాజెక్టులో సమ్మె సందర్భంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలను అనుచితమైన వ్యాఖ్యలతో దుర్భాషలాడిన డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ చిత్రపటాన్ని అంగన్వాడీలు దగ్ధం చేయటం జరిగింది. మా సమస్యల పరిష్కారం కోసం మేము చేసే సమ్మెను అవహేళన చేసిన రామ్ గోపాల్ వర్మ లాంటి వాళ్లందరికీ బుద్ధి వచ్చే విధంగా అందరికీ తెలియజేసే విధంగా వర్మ చిత్రపటం దహనం చేయడం అలానే సమ్మె నందు నల్ల రుబ్బెన లతో నిరసన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షత ఎల్ . ప్రసన్న కుమారి ఏఐటీయూసీ రాష్ట్ర నాయకురాలు శారమ్మ ఏ.ఆంజనేయులు బండి కోటయ్య నాయకులు జి. పద్మ, జె .పద్మ, ఎస్.కె . మున్ని పి. ఉమా శంకరి, శ్రీదేవి, కృష్ణ కుమారి, ప్రసూనాంబ, విజయ కుమారి పాల్గొని నిరసన తెలిపారు.

## 22 వ తేదీన ప్రత్తిపాటి ఆద్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



నాదెండ్ల, మేజర్‌న్యూస్: దయామయుడు, విశ్వ మానవాళి శాంతి ప్రదాత క్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా ఈ నెల 22వ తేదీ, శుక్రవారం సాయంత్రం 7 గంటలకు స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్ యందు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో క్రైస్తవ సోదర, సోదరీమణులకు విశ్వ మానవాళికి ఆ యేసు క్రీస్తు ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని కాంక్షిస్తూ సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించనున్నారు. నియోజకవర్గ ఎస్సీ సెల్ నేతలు పర్యవేక్షణలో జరిగే ఈ పవిత్ర కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సోదర, సోదరీ మణులు మరియు ప్రతీ ఒక్కరూ పాల్గొని నజరేసుడైన ఆ యేసు ప్రభువుఆశీస్సులు పొందాలని పార్టీ ఎస్సీ సెల్ నేతలు పిలుపునిచ్చారు.

APPSC,TSPSC గ్రూప్-1, 2

# జనరల్ సైన్స్

PREVIOUS PAPERS

**1. ఫ్రిజ్ నుండి తీసిన ఆపిల్ కంటే పుచ్చకాయ ఎక్కువ సేపు చల్లగా ఉండటానికి కారణం?**
1. అది పరిమాణంలో పెద్దగా ఉంటుంది కాబట్టి ఎక్కువ పదార్థం కలిగి ఉంటుంది.
2. అది ఎక్కువ విశిష్ట ఉష్ణం ఎక్కువగా ఉండే నీటిని కలిగి ఉంటుంది.
3. వాతావరణంలో ఉండే వేడిని పరావర్తనం చేసే ఆకుపచ్చ రంగును ఎక్కువగా కలిగి ఉంటుంది.
4. ఉష్ణాన్ని లోపలకు ప్రవేశింపనీయని దళసరి తొక్కను కలిగి ఉంటుంది.

**2. కింది వాటిలో ఏ శబ్ద పౌనఃపున్యము సాధారణ మానవ చెవికి వినిపించదు?**
1. 25 2. 1200
3. 15000 4. 30000

**3. వెన్న తీసిన పాల యొక్క విశిష్ట సాంద్రత ఎంత?**
1. వెన్న తీయని పాలకంటే ఎక్కువ
2. వెన్న తీయని పాలకంటే తక్కువ
3. ఏమీతేడా ఉండదు
4. విశిష్ట సాంద్రత నీటి కంటే తక్కువ

**4. క్రింది వానిలో ఏది సమానమైన బరువును పోల్చినపుడు ఎక్కువ కెఫిన్‌ను కలిగి ఉంటుంది?**
1. కాఫీ బీన్స్ 2. తేయాకు
3. కాఫీ చాక్లెట్ 4. మిల్క్ చాక్లెట్

**5. ఒక శాంకవ కుప్పెలో ఉన్న జింక్‌కు హైడ్రాలిక్ ఆమ్లాన్ని కలిపి మండుతున్న అగ్గిపుల్లను కుప్పె ముఖ ద్వారం వద్ద ఉంచితే ఏం జరుగుతుంది?**
1. కుప్పెలోని వాయువు దహనం కావడం వల్ల మంట అంటుకుంటుంది.
2. అగ్గిపుల్ల ఆరిపోతుంది.
3. అగ్గిపుల్ల మామూలుగా మండుతుంది
4. అగ్గిపుల్ల బలహీనంగా మండుతుంది.క

**6. అమెరికాలోని లిబర్టీ విగ్రహం ఆకుపచ్చ రంగులో ఉండడానికి కారణం?**
1. రాగి క్షయకరణము
2. రాగి ఆక్సీకరణ చెందడం
3. ఆకుపచ్చ పెయింట్ ఉపయోగించడం
4. ప్రతి 30 ఏళ్ళకు ఒకసారి రంగు పాలిష్ వేస్తారు.

**7. క్రింది వానిలో ఏ మొక్కల్లో పత్రహరితము ఉండదు?**
1. నాగజెముడు పొర (కాక్టస్)
2. ఆర్కిడ్
3. బంగారుతీగ (కస్కూట లేక డాడర్)
4. అత్తిపత్తి

**8. క్రింది వానిలో ఏది పుట్టుకతో వచ్చే వ్యాధి?**
1. సికిల్ సెల్ రక్తహీనత 2. కుష్ఠు
3. పార్కిన్‌సన్ వ్యాధి 4. క్రోన్ వ్యాధి

**9. కండర పుష్టికి అథ్లెటిక్ క్రీడాకారులకు ఇది కావాలి?**
1. అధిక కాలరీలు కలిగిన ఆహారం
2. అధిక విటమిన్‌లు కలిగిన ఆహారం
3. అధిక గ్లూకోజ్ కలిగిన ఆహారం
4. అధిక ప్రోటీన్ కలిగిన ఆహారం

**10. మానవ ఊపిరితిత్తులో శ్వాసనాళాలను మొత్తాన్ని విడదీసి పరిస్తే అది ఎంత విస్తీర్ణం అవుతుంది?**
1. పెద్ద స్టేడియం 2. టెన్నిస్ కోర్టు
3. ఫుట్‌బాల్ మైదానం 4. చిన్న గది

**11. ఒక చెక్కముక్క మరియు ఒక ఇనుపముక్కలను కింది వానిలో 15 నిమిషాల పాటు ఉంచి బయటకి తీసి స్పృశిస్తే ఏది చల్లగా ఉంటుంది?**
1. చెక్క 2. ఇనుము
3. రెండూ చల్లదనములో సమానంగా ఉంటాయి
4. వాతావరణంపై ఆధారపడి ఉంటుంది.

**12. సున్నపురాయిని (కాల్షియం కార్బోనేట్) పరీక్ష నాళికలో ఉంచి సారాయి దీపంతో వేడిచేస్తూ, ఒక మండే అగ్గిపుల్లను పరీక్ష నాళిక ముఖం వద్ద ఉంచినపుడు ఏం జరుగుతుంది?**
1. మంట ఆరిపోతుంది
2. అగ్గిపుల్ల మరింత ప్రకాశవంతంగా మండుతుంది
3. అగ్గిపుల్ల అదే ప్రకాశంతో మండుతుంది
4. అగ్గిపుల్ల ఆరిపోతుంది.

**13. ముక్కిపోవటం ఒక**
1. క్షయకరణ చర్య 2. ఆక్సీకరణ చర్య
3. తటస్థీకరణ చర్య
4. ఇచ్చిన సమాధానాలు ఏవీ కావు

**14. వాహనాలకు ఉండే రియర్ వ్యూ మిర్రర్**
1. సమతల అద్దం
2. పుటాకార అద్దం 3. కుంభాకార అద్దం
4. సగం పుటాకార, సగం కుంభాకార అద్దం

**15. జ్వలించే బల్బులలో టంగ్‌స్టన్ ఫిలమెంట్ ఎందుకు ఉపయోగిస్తారు?**
1. అధిక విశిష్ట నిరోధము మరియు అధిక ద్రవీభవన స్థానం
2. తక్కువ విశిష్ట నిరోధము మరియు అధిక ద్రవీభవన స్థానం
3. అధిక విశిష్ట వాహకత
4. తక్కువ విశిష్ట వాహకత

**16. కిరణజన్య సంయోగక్రియ జరగటానికి కింది వానిలో ఏ పదార్థం అవసరమవుతుంది?**
1. ఆక్సిజన్ 2. పత్రహరితము
3. గ్లూకోజ్ 4. హైడ్రోజన్



## విద్యుత్‌తీగపై నిలుచున్న పక్షికి కరెంట్‌షాక్ ఎందుకు తగలదు?

**17. కింది వానిలో ఏది ఆహారనాళం యొక్క అత్యంత పొడవైన భాగం?**
1. ఆహారవాహిక 2. పెద్దప్రేగు
3. చిన్నప్రేగు 4. కడుపు

**18. క్వాషియార్కర్ వ్యాధి దీనివలన కలుగుతుంది?**
1. ప్రొటీన్ లోపం 2. విటమిన్ లోపం
3. కార్బోహైడ్రేడ్ లోపం 4. నీటిలోపం

**19. క్రింది వాటిలో ఏది పరాన్న జీవి?**
1. ఈస్ట్ 2. కుక్కగొడుగు
3. కస్కుట 4. జలగ

**20. గుండెలోని ఏ భాగంలోని రక్తంలో తక్కువ ఆక్సిజన్ ఉంటుంది?**
1. కుడి కర్ణిక 2. కుడి జఠరిక
3. ఎడమ కర్ణిక 4. ఎడమ జఠరిక

**21. వేరు పీడన పరిమాణం ఏ కాలంలో తక్కువగా ఉంటుంది?**
1. వేసవికాలం 2. శీతాకాలం
3. వర్షాకాలం 4. ఆకులు రాలుకాలం

**22. పళ్ళను మగ్గించడానికి ఏ వాయువును ఉపయోగిస్తారు?**
1. జైలిన్ 2. బ్రోమిన్
3. క్లోరిన్ 4. ఎథిలీన్

**23. డయాబెటిస్‌కు సంబంధించిన గ్రంథి ఏది?**
1. థైరాయిడ్ 2. ప్లీహం
3. క్లోమం 4. కాలేయం

**24. కింది వానిలో ఏది గ్రీన్ హౌస్ ప్రభావానికి (హరితగృహ గుణానికి) ప్రధాన కారణము**
1. మీథేన్ 2. కార్బన్ డై ఆక్సైడ్
3. క్లోరో ఫ్లోరో కార్బన్‌లు 4. నీటి ఆవిరి

**25. సింకోనా మొక్కలో ఏ భాగాన్ని మలేరియా చికిత్సకు ఉపయోగిస్తారు?**
1. ఆకులు 2. వేళ్ళు
3. బెరడు 4. విత్తనం

**26. హరిత చర్యలలో భాగంగా భారత నౌకాదళము, కింది దానిలో సౌరశక్తి ఫలకాలను ఏర్పాటు చేసింది?**
1. ఐఎన్ఎస్ విక్రమాదిత్య
2. ఐఎన్ఎస్ విరాట్ 3. ఐఎన్ఎస్ కల్వరి
4. ఐఎన్ఎస్ సర్వేక్షక్

**27. జీవులన్నిటిలో ప్రాథమిక నిర్మాణాత్మక ప్రమాణము ఏది?**
1. కణము 2. కేంద్రము
3. డి.ఎన్.ఏ. 4. క్రోమోజోమ్

**28. క్రింది వాటిలో ఏది వైరస్ ద్వారా వచ్చు వ్యాధి?**
1. మలేరియా 2. టైఫాయిడ్
3. హెర్పెస్ 4. డిఫ్తీరియా

**29. హైడ్రో పోనిక్స్ అనగా ఏమి?**
1. నీటి మట్టాన్ని అంచనా వేసే శాస్త్రము
2. మట్టి లేకుండా ఇసుక, గులక, లేక ద్రవములో నిజపోషకాలను అందించటం ద్వారా మొక్కలను పెంచడము
3. భూమిలో నీటి ప్రవాహాలను గుర్తించే శాస్త్రము
4. నీటిలో తేలియాడే మొక్కల గురించిన శాస్త్రము

**30. సంతృప్త హైడ్రోకార్బన్లను దహనము చేస్తే సాధారణముగా ఏవి లభిస్తాయి?**
1. కర్బనము, నీరు మరియు వేడిమి
2. కర్బనము మరియు వేడిమి
3. బొగ్గుపులుసు వాయువు, నీరు మరియు వేడిమి
4. బొగ్గు పులుసు వాయువు మరియు వేడిమి మాత్రమే

**31. క్రింది వానిలో ఏది వృక్ష కణాలలో ఉంటుంది కానీ జంతు కణాలలో ఉండదు?**
1. కణ కవచం 2. రిక్తికలు
3. ప్లాస్మా పొర 4. గాల్జి సంక్లిష్టాలు

**32. క్రింది వానిలో ఏ పదార్థాలు తిన్న తరువాత ఒక వ్యక్తికి ఎక్కువ దాహం వేస్తుంది?**
1. ఒక ఆపిల్
2. ఒక ఉప్పు కలిగిన చిప్స్ పాకెట్
3. ఉప్పు లేకుండా ఉడికించిన ఆలుగడ్డ
4. ఉప్పు లేకుండా ఉడికించిన గుడ్డు.

**33. పురుగులను తినే పక్షి ముక్కు ఎలా ఉంటుంది?**
1. పొట్టిగా మరియు బలహీనంగా
2. పొట్టిగా మరియు బలంగా
3. పొడవుగా మరియు పదునుగా
4. వెడల్పుగా మరియు బలంగా

**34. మంచు కరుగుతున్నపుడు దాని ఉష్ణోగ్రత ఏమవుతుంది?**
1. నిలకడగా ఉండదు 2. పెరుగుతుంది
3. తగ్గుతుంది 4. స్థిరంగా ఉంటుంది

**35. క్రిందివానిలో దేని పిహెచ్ విలువ సున్నాకి దగ్గరగా ఉండవచ్చును.**
1. స్వచ్ఛజలం 2. ఉప్పునీరు
3. పాలు
4. బ్యాటరీలో ఉపయోగించే ఆమ్లము

**36. వెనిగర్ అనగా**
1. మెథనోయిక్ ఆమ్లం 2. ఫార్మిక్ ఆమ్లం
3. కార్బోలిక్ ఆమ్లం 4. ఎసిటిక్ ఆమ్లం

**37. అచ్చు పనికి వాడే అచ్చు లోహములో ఇది ఉంటుంది?**
1. ఉక్కు 2. నికెల్
3. సీసము 4. బిస్మత్

**38. ఎవరైనా అసిడిటి సమస్యతో బాధ పడుతుంటే వెంటనే ఉపశమనం కలగాలంటే, ఒక గ్లాస్ నీళ్ళలో కింది పదార్థము ఒక టీ స్పూన్ వేసుకొని తాగాలి?**
1. చక్కెర 2. టేబుల్ ఉప్పు
3. బలహీనమైన క్షారము 4. బలమైన క్షారము

**39. వైరస్‌లో ఇది ఉంటుంది.**
1. నీరు 2. కార్బోహైడేట్
3. విటమిన్ 4. న్యూక్లియిక్ ఆమ్లము

**40. బట్టలపై ఉన్న మొండి కాఫీ మరకలను దీనితో చక్కగా తొలగించవచ్చును?**
1. నీరు 2. నిమ్మరసం
3. సోడియం హైపో క్లోరైడ్ 4. పెట్రోల్

**41. ఈ క్రింది వాటిలో ఏది కందెనగా వాడతారు?**
1. గ్రాఫైట్ 2. చెక్క
3. ఇనుము 4. టంగ్‌స్టన్

**42. ఒక ఎక్కువ వోల్టేజ్ కల విద్యుత్ తీగపై నిలుచున్న పక్షికి కరెంట్ షాకు ఎందుకు తగలదు?**
1. కరెంటు ప్రవహించకుండా పక్షి శరీరానికి నిరోధకత ఉంటుంది.
2. కరెంటు అతి తక్కువ మార్గము అయిన ఎలక్ట్రిక్ కేబుల్ ద్వారా వెళుతుంది.
3. పక్షి యొక్క ఈకలు కరెంటు షాకు నుండి రక్షణ ఇస్తాయి
4. పక్షి కాళ్ళ మధ్య పొటెన్షియల్ (వోల్టేజ్) భేదము లేదు.

**43. ఒక సాధారణ ఆరోగ్యవంతమైన వ్యక్తికి దృష్టి కోణము ఎంత ఉంటుంది?**
1.60 2. 90 3. 120 4. 135

**44. ఈ క్రింది వాటిలో ఏది ఒక శాశ్వత అయస్కాంతము యొక్క ఉత్తర ధృవానికి ఆకర్షింపబడుతుంది?**
1. ఇంకొక శాశ్వత అయస్కాంతము యొక్క ఉత్తర ధృవము
2. శాశ్వత అయస్కాంతము కాని ఒక ఇనుప ముక్క
3. ధనాత్మక ఆవేశము గల ఒక గాజు కడ్డీ
4. ఋణాత్మక ఆవేశము గల ఒక రబ్బరు కడ్డీ

**జవాబులు :** 1)2, 2)4, 3)1, 4)2, 5)1, 6)2, 7)3, 8)1, 9)4, 10)2, 11)311)2, 12)1, 13)2, 14)3, 15)1, 16)2, 17)3, 18)1, 19)3,1, 20)1,2,21)3, 22)4,23)3, 24)3.25)3 26)4, 27)1, 28)3, 29)2, 30)3, 31)1, 32)2, 33)3, 34)4, 35)4, 36)4, 37)3&4, 38)3, 39)4, 40)2&3 41)1, 42)4, 43)1, 44)2,



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# అందరికీ సమన్యాయం అందించాలి

**పాత చట్టాన్ని రద్దు చేయడం కొత్త చట్టాన్ని తీసుకురావడం మంచిది**

**దోషిగా నిర్ధారణ కాకుండా సంకెళ్ళు వేయటం న్యాయం కాదు**

**చట్టం,న్యాయం అందరికీ సమానంగా ఉండాలి**

**జాతీయ ఫోరెన్సిక్ ల్యాబులు మెరుగుపడాలి**

**పార్లమెంట్‌లో ఎంపీ కృష్ణదేవరాయలు**

నేటిదినపత్రిక సూర్య బ్యూర్య, పల్నాడు జిల్లా

దేశంలోచట్టం, న్యాయం అందరికీ అందుబాటులో ఉండాలనినరసరావుపేట పిల్లా కృష్ణదేవరాయలు అన్నారు. పార్లమెంట్లో చట్టాల మార్పులకు అనుగుణంగా జరిగిన చర్చ- చట్టాలు న్యాయంపై సుదీర్ఘంగా ప్రసంగిం చారు. కొన్నిసార్లు అందరికీ సమానంగా చట్టాలు అందుబాటులో ఉండటం లేదన్నారు. కేంద్రం.. కొత్త చట్టాలకు పెద్దపీఠ వేసి అందరికీ సమన్యాయం అందిం చాలన్నారు. భారతీయ నాగరిక్ సురక్షా (రెండవ ) సంహిత బిల్లు,2023 పై మాట్లాడిన ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు కొత్త బిల్లుని అభినందించారు. కొన్ని వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకుంటే.. దేశంలో అందుబాటులో ఉన్న చట్టం, న్యాయం కొన్నిసార్లు సమానంగా అందుబాటులో ఉండటం లేదన్నారు. మణిపాల్ ఘటనలు, నోయిడా వరస హత్యల కేసు వంటి కొన్ని అంశాలను ఈ సందర్భంగా ప్రస్థావించారు. 150 ఏళ్ల నాటి చట్టాలని రద్దు చేసి కొత్త చట్టాలని తీసుకొని రావడం అభినందనీయమని, కొత్త చట్టానికి పెద్దపీఠ వేసి సమన్యాయం అందేలా చూడాలని ఎంపీ కోరారు.ఈ కొత్త బిల్లు లోని కొన్ని అంశాలపై స్పష్టత కోరుతూ, కొన్ని సూచనలు చేశారు. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత బిల్లులోని క్లాజ్ 187 ప్రకారం,, గతంలో 14 రోజులు ఉన్న కస్టడీని 90రోజులకు పొడిగించారు.. ఇది అధికంగా శిక్షగా మారే అవకాశం ఉందన్నారు. ఒక పక్క అండర్ ట్రయల్ ఖైదీలు అధికంగా ఉన్న పరిస్థితుల్లో .. ఈ కస్టడీ పొడిగింపు నిర్దిష్ట కేసులకా లేక అన్ని కేసులకు వర్తిస్తుందా? అని ప్రశ్నించారు.

భారతీయ న్యాయ సంహితలోని క్లాజులు 20 21 ప్రకారం.. నేరపూరిత చర్య కింద పిల్లల కనీస వయస్సు ఏడు సంవత్సరాలుగా పెట్టారు. కొన్ని ప్రగతి శీల దేశాల్లో 12,15 ఏళ్ల వయస్సు ను పెట్టారు. అభివృద్ధి చెందుతున్న మన దేశంలో కూడా ఈ మార్పులు తీసుకొచ్చే అంశంపై పరిశీలించాలని సూచించారు. సివిల్ స్వభావం కలిగిన చాలా కేసులను క్రిమినల్ కేసులుగా నమోదు చేస్తున్నారని, తద్వారా వారు వేధింపులకు గురవుతున్నారని అన్నారు. పరువు నష్టం కేసులను కూడా ఇప్పటికీ క్రిమినల్ కేసులుగా పరిగణిస్తున్నారని... కాబట్టి, క్రిమినల్ కేసులకు, సివిల్ కేసులకు స్పష్టమైన తేడా ఉండేలా సంస్కరణలు తేవాలన్నారు.భారతీయ న్యాయ సంహితలోని క్లాజు 107 కింద.. మరణశిక్ష అలాగే ఉంచబడిందని...కానీ చాలా దేశాలు మరణశిక్షను నిషేధించాయన్నారు. న్యాయాన్ని పొందుటలో స్థోమత లేక కొందరు అభాగ్యులు శిక్షలకు గురైన సందర్భాలు ఉన్నాయని, కనుక దీన్ని పరిశీలించలన్నారు.



భారతీయ న్యాయ సంహితలోని 150, 195, 257 క్లాజుల్లో.. ఒక అంశం దేశద్రోహ చర్యగా చేర్చబడిందని దీనిపై స్పష్టత రావాలన్నారు. ఉదాహరణకు వ్యవసాయ చట్టాలపై రైతులు చేసిన శాంతియుత పోరాటాలు దేశ ద్రోహ చర్యలు కావని, ఇలాంటి నిరసనల్లో వారి హక్కులను పరిరక్షించలన్నారు.

క్లాజ్ 43(3)కింద సంకెళ్లు వేయటం ఉంది...కానీ దోషిగా నిర్ధారించబడకముందే సంకెళ్లు వేయటం అనేది మంచి చర్య కాదని, దీన్ని పరిశీలించలన్నారు.

జాతీయ ఫోరెన్సిక్ ల్యాబ్‌లు మెరుగుపడాల్సిన అవసరం ఉందని,, కానీ, వీటిలో దాదాపు 40 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. నిధులు ఇవ్వకపోతే, ఖాళీలను భర్తీ చేయకపోతే,, ప్రజలకు న్యాయం ఎలా అందుతుందని? ప్రశ్నించారు. తీవ్రవాద చర్యలకు సంబంధించి.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలువివిధ చట్టాల్ని కల్గి ఉన్నాయని, చట్టాలు విస్తృతం కాకుండా ఒకే తాటి కిందకు రావాలని అభ్యర్థించారు. ఈ బిల్లుకు ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు స్వాగతించారు.

## యువ నేత డాక్టర్ కోడెల శివరాం ఆధ్వర్యంలో ప్రారంభమైన సెమీ క్రిస్మస్ వేడుకలు



సత్తెనపల్లి మేజర్‌న్యూస్: ప్రభు ఏసు అందరిని మంచి మార్గంలో నడిపించాలనే సంకల్పంతో స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాద రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువ నేత డాక్టర్ కోడెల శివరాం నేతృత్వంలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ సహకారం తో ఏర్పాటుచేసిన సెమీక్రిస్మస్ వేడుకలు అటహాసంగా ప్రారం భమయ్యాయి. స్థానిక కోడెల కార్యాలయం నందు జరిగిన ఈ వేడుకల్లో ముందుగా అన్న నందమూరి తారకరామారావు, స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ప్రతిమలకు పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించి యువనేత డాక్టర్ కోడెల శివరాం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడెల శివరాం మాట్లాడుతూ శాంతి, దయ, కరుణ కలిగి మానవాళి ఏసుక్రీస్తు మార్గంలో పయనించాలని సూచించారు. సత్తెనపల్లి నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, కోడెల అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## జయహెూ జగనన్న

వినుకొండ మేజర్ న్యూస్:-ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో ఈనెల 22వ తారీఖు మరియు 24 వ తారీకు రెండు రోజులపాటు జయహెూ జగనన్న పేరుతో జీవనజ్యోతి స్వచ్ఛంద సేవా సొసైటీ ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సంద ర్భంగా వినుకొండ జాషువా కళా ప్రాంగణమునందు రాష్ట్ర స్థాయి క్రీస్తు గానాలహరి నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు విశిష్ట అతిథులుగా డొక్కా మాణిక్య వరప్రసాద్‌రావు లోతేటి శివశంకర్ పల్నాడు జిల్లా కలెక్టర్ ప్రారంభోత్సవకులు ఆర్ కె రోజా రాష్ట్ర పర్యాటక సాంస్కృతికశాఖ మంత్రి విచ్చేయుచున్నారు. బుధ వారం సొసైటీ అధ్యక్షులు మంద వెంకట్రావు ఆధ్వర్యంలో జాషువా విగ్రహం వద్ద గోడ ప్రతులు ప్రారంభించారు. కార్యక్రమంలో ముత్తినేని. గిరిబాబు, రోటరీ జిల్లా సభ్యులు ఆలా. శ్రీనివాసరావు రోటరీ అసిస్టెంట్ గవర్నర్ బత్తుల. శ్రీనివాస్ యాదవ్, జిల్లా రోటరీ సభ్యులు జాషువా సాంస్కృతిక సమైక్య ప్రధాన కార్యదర్శి రెడ్డి బోయిన. ప్రసన్న కుమార్, సొసైటీ గౌరవ అధ్యక్షులు తాడపనేని. శ్రీనివాస్ చౌదరి, చైర్మన్ అనుమేల. రాజారెడ్డి, నటులు గడిపుడి. గోవిందు, తదితరు పాల్గొని పత్రికలు ఆవిష్కరించారు.

## ప్రతిపక్ష సభ్యుల గొంతు నొక్కుతున్న బిజెపి ప్రభుత్వం

**ప్రధాని మోడీ నియంతత్వం చర్యలను ఖండిస్తున్నాం**

**పార్లమెంట్ భద్రతలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం**

**141 మంది సభ్యులను సస్పెండ్ చేయడం సిగ్గుచేటు**

**కేంద్ర ప్రభుత్వ చర్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు**

**రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ**



దాచేపల్లి, మేజర్‌న్యూస్: కేంద్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించి నందుకు ప్రతిపక్షాల గొంతు గొంతు నొక్కే చర్యలను రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జాని ఆక్షేపించారు. దాచేపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జానీ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న పార్లమెంట్లో ప్రశ్నిస్తున్న ప్రజాస్వామ్య వ్యవస్థకు గొడ్డలి పెట్టని జానీ వ్యాఖ్యానించారు. కేంద్రం చేస్తున్న చర్యలకు నిరసనగా ఈనెల 22వ తేదీన ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయాలని నిర్ణయించింది. పార్ల మెంట్లో జరిగిన దాడులు బిజెపి ప్రభుత్వ వైఫల్యమైన అని ఆయన ఆరోపించారు. దీనికి కేంద్ర హెూంమంత్రి సమాధానం చెప్పాలని పట్టు పట్టిన ఇండియా కూటమి సభ్యులు సుమారు 141 మందిని సస్పెండ్ చేయడం సిగ్గుచేటైన విషయంఅన్నారు. ఈ ఆందోళనకు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ పిలుపు నిచ్చింది. అందులో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్ర రాజు ఆదేశాల మేరకు ఈనెల 22 తారీకు ఉదయం 10 గంటలకు దాచేపల్లి నగర పంచాయతీలో నిరసన కార్యక్రమం జరుగును. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నాను. ఈ నిరసన కార్యక్రమం ద్వారా ప్రతిపక్ష పార్లమెంటు సభ్యులపై సస్పెన్షన్ ఎత్తి వేయాలి. పార్లమెంట్లో జరిగిన భద్రత వైఫల్యాలపై కేంద్ర హెూమ్ శాఖ మంత్రి వెంటనే సమాధానం చెప్పాలి. మోడీ ప్రభుత్వ నియంతత్వ చర్యలను ప్రతి ఒక్కరూ ఖండిద్దామని కలలపాటి జానీ అన్నారు.



## కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ

నరసరావుపేట మేజర్‌న్యూస్: పట్టణంలోని 10వ వార్డు అనగా ప్రకాష్ నగర్ సచివాలయం పరిధిలో సెయింట్ జోసెఫ్ స్కూల్ వద్ద ప్రతి ఇంటికి ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది. నరసరా వుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ కార్డులు పేద ప్రజలకు మేలు చేసే విధంగా ఉందన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు పరిమితి 25 లక్షలకు పెంచటం అభినందనీయమైన ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఎంపీపీ మోరబోయిన శ్రీనివాసరావు, చిట్టిబాబు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా, వార్డ్ ఇంచార్జ్ మాగులురు రమణారెడ్డి, ముదిరాజ్ కార్పొ రేషన్ డైరెక్టర్ స్వామి ,వద్దుల సుబ్బారెడ్డి ,ముస్లిం మైనారిటీ స్టేట్ సెక్రటరీ ఖాదర్ భాషా, మూరె రవీంద్రారెడ్డి ,వంపుగుడి జానూ, వైస్ ఎంపీపీ వెంకట అప్పారెడ్డి, మోరా సామిరెడ్ల, వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## పల్లెల్లో సమగ్ర సంక్షేమాభివృద్ధి

**మాజీ శాసనసభ్యులు యర్రంతో కలిసి ప్రతి ఇంటిని సందర్శించిన అంబటి**

సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వాలు ఏవి చేయని రీతిలో... లబ్ధిదారులకు పారదర్శక సంక్షేమం, ప్రతి గ్రామానికి శాశ్వత వనరుల కల్పన, సమగ్ర అభివృద్ధిని అందించిన ఘనత యువ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. బుధవారం గ్రామములో 188 గృహాలను సందర్శించి, ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను అందించి, ఆయా కుటుం బాలకు అందిన సంక్షేమ లబ్ధిని ఆయన స్వయంగా వివరించారు. లంకెలకూర పాడు గ్రామంలో గత నాలుగున్నరలో ప్రత్యక్ష బదిలీ ద్వారా రూ. 12 05, 53,952లు,పరోక్ష బదిలీ ద్వారా రూ.2,37, 88,907 లు, అభివృద్ధి పనులకు రూ.1.67 కోట్లు.. మొత్తం 16,04,47,859లు ఈ గ్రామానికి లబ్ధి చేకూరిందని



వివరించారు. రాజకీయాలకతీతంగా ప్రతి ఇంటిని సందర్శిస్తూ అమ్మా అమ్మఒడి అందిందా ..?అక్కా చేయూత తీసుకున్నావా?, పెద్దాయనా పింఛన్ అందుతుందా ? అని ప్రతి ఒక్కరిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటి నుంచి సంతోషంగా జగన్మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు అందా యని, పెద్ద కొడుకు లాగా జగన్ ఒకటవ తారీఖునే పించను అందిస్తున్నాడని,, ఆ పింఛన్ ద్వారానే ఎవరిపైన ఆధారపడకుండా బ్రతుకుతున్నామని వృద్ధులు పేర్కొనడంతో అంబటి సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వస్తున్న ఈ ఆదరణతోనే గడప గడపకు కార్యక్రమంలో ధైర్యంగా తిరగగలుగుతున్నా మన్నారు. లంకెలకూరపాడు వాస్తవ్యులు, పూర్వ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి ఇంటి ఇంటిని సందర్శిస్తూ ముఖ్యనేతలతో మాట్లా డుతూ ప్రభుత్వ, సచివాలయ, వాలంటీర్ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచి, ఎంపీటీసీ, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులున్నారు.